A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 132 ఆదివారం డిసెంబర్ 03- 2023 పేజీలు 4. వేల :4 /

# రాయబారం కోసం..

## రేవంత్ రెడ్డి వద్దకు ఏపీ సీఎం దూత..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 02: తెలంగాణ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉన్నది. తెలంగాణ ఎన్నికలకు ముందే ఏపీ టాపిక్ ఇక్కడ సంచలనమైన సంగతి తెలిసిందే. నాగార్జున సాగర్ విషయమై ఇప్పటికీ టెన్షన్ వాతావరణమే ఉన్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలు పొరుగు రాష్ట్రంపై అంతో ఇంతో ప్రభావం వేస్తూనే ఉంటాయి. అందుకే ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు సఖ్యంగా ఉండటానికే మొగ్గు చూపుతూ ఉంటాయి. లేదంటే.. పరస్పరం సహకరించే ధోరణి అవలంభిస్తాయి. అంతే తప్పితే డ్యామేజీ చేసుకున్న పరిణామాలు చాలా తక్కువగా ఉన్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపే మొగ్గుచూపడంతో రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఏపీ నుంచి కూడా కాంగ్రెస్‌కు రాయబారాలు జరుగుతున్నట్టు సమాచారం. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దూత ఇటీవలే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసినట్టు కొన్ని వర్గాలు తెలిపాయి. ఎన్నికలకు ఒక రోజు ముందు రాత్రి జగన్ సంస్థలకు చెందిన ఓ ఉన్నత ఉద్యోగి రేవంత్ రెడ్డిని కలిసినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై జగన్ సర్వే చేపట్టారని, అందులో కాంగ్రెస్‌కు 72 స్థానాలు వస్తాయనే అంచనా వచ్చినట్టు ఆ దూత.. రేవంత్‌కు తెలిపారని, అందుకుగాను ఏపీ సీఎం జగన్ కాంగ్రెస్ పార్టీకి అభినందనలు చెబుతున్నట్టుగా ఆయన వివరించారని మీడియాలో ఓ కథనం వచ్చింది. అంతేకాదు, రేవంత్






రెడ్డితో జగన్ మాట్లాడుతారని ఆయన ఫోన్ కలుపుతుండగా టీపీసీసీ చీఫ్ వారించి తర్వాత మాట్లాడుదామని సున్నితంగా తిరస్కరించారని ఆ కథనం పేర్కొంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపించడంతో నిన్నా మొన్నటి వరకు క్లోజ్‌గా మూవ్ అయిన బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ వైపు సీఎం జగన్ మొగ్గారనేది ఆ కథనం సారాంశం. ఈ కథనం ఇప్పుడు సంచలనమవుతున్నది. ఎందుకంటే కేసీఆర్, కేటీఆర్‌తో ఏపీ సీఎం జగన్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. అదీగాక, జగన్ పార్టీకి ఏపీలో ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీతో రేవంత్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉంటాయనే వాదనలు ఉన్నాయి. అందుకే ఏపీ సీఎం జగన్.. రేవంత్ రెడ్డికి రాయబారం పంపినట్టు వస్తున్న కథనాలపైనా అనుమానాలు ఉన్నాయి. అయితే, రాజకీయాలు ఏ క్షణంలో ఏ మలుపైనా తీసుకోవచ్చనే వాదన మరోవైపు వస్తూనే ఉన్నది.

కానీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ అవకాశాలు కనిపించడంపై ఏపీలో టీడీపీ శ్రేణులు ఆనందంగా ఉన్నట్టు తెలుస్తున్నది. జగన్ పార్టీకి మిత్రులైన బీఆర్ఎస్ పోవడం, కాంగ్రెస్ ద్వారా చంద్రబాబు.. కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారనే సంతృప్తి టీడీపీ వర్గాల్లో ఉన్నది. అదీగాక, ఒక వేళ తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి అయితే ఆయన చంద్రబాబు నాయుడిపై గౌరవంతో ఉంటారనేది వారి ఆశగా కనిపిస్తున్నది.

# ఏపీలో 3 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు.

- -నేడు తుపానుగా మారనున్న తీవ్ర వాయుగుండం.
- -నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం.
- -తుపాను తీరం దాటే సమయంలో 100 కిలోమీటర్ల వేగంతో గాలులు.
- -మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక.
- -తుపాను నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అలర్ట్.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 02: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం రేపు తుపానుగా మారనుంది. తుపాను నేపథ్యంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, పిడుగులు కూడా పడే అవకాశం ఉందని చెప్పారు. మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రస్తుతం వాయుగుండం నెల్లూరుకు 860 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 910 కిలోమీటర్ల దూరంలో




కేంద్రీకృతమై ఉంది. నెల్లూరు - మచిలీపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో సముద్ర తీరంలో అలలు ఎగసిపడతాయని, 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు వెల్లడించారు. మత్స్యకారులు చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయింది. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తుపానుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ, తీర ప్రాంత జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశామని చెప్పారు. జిల్లాల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. మరోవైపు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సన్నద్ధమయ్యాయి. నౌకలను, అత్యవసర సామగ్రిని నౌకాదళ కమాండ్ సిద్ధం చేసింది. తుపాను తీవ్రత ఎక్కువగా ఉండే జిల్లాల్లో నిత్యావసర సరకులకు లోటు రాకుండా పౌరసరఫరాల విభాగం చర్యలు తీసుకుంటోంది.

# తెలంగాణ ఎగ్జిట్ పోల్ ఫలితాలతో.. వైసిపి భయపడుతోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 02:

ఏపీలో వైసిపి భయపడుతోందా? తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి తప్పదని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో బెంగ వెంటాడుతోందా? అక్కడ ఎదురుగాలివీయడంతో..ఇక్కడ కూడా తప్పదని భావిస్తున్నారా? వైసీపీ సీనియర్లు అంతర్మథనం చెందుతున్నారా?అక్కడ ఫలితాలు బట్టి రాజకీయ నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధపడుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడి నుంచి వైసీపీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

నాగార్జునసాగర్ పై దండయాత్ర జగన్ కు భారీగా డ్యామేజ్ చేసింది. సరిగ్గా తెలంగాణ పోలింగ్ ముంగిట పోలీసులు సాగర్ వద్ద మోహరించడం.. ఉద్రిక్తత కోసమేనని.. తద్వారా సెంటిమెంట్ రగిలించి కెసిఆర్ కు లబ్ధి చేకూర్చడానికేనని ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. పోనీ ఎంత చేసిన కేసీఆర్ గెలవగలరా? అన్నది అనుమానమే. ఒకవేళ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు నిజమైతే మాత్రం జగన్ ఏరి కోరి కష్టాలు తెచ్చుకున్నట్టే. గత నాలుగు సంవత్సరాలుగా రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. సరిగ్గా పోలింగ్ ముంగిట జగన్ సర్కార్ చేసిన ఈ పనితో%%% కెసిఆర్ తో మంచి సంబంధాలే ఉన్నాయి కానీ.. అవి రాష్ట్ర ప్రయోజనాలకు కావని తేటతెల్లం అయ్యింది. వాస్తవానికి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చారు. కోటి ఎకరాలకు పైగా సాగునీరానించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. అయితే ఆయన ఒంటెత్తు పోకడలు, అధిక ధరలు, నిరుద్యోగ సమస్య, సగటు గ్రామీణ ప్రజల ఆదాయం పడిపోవడం, భూ సమస్యలు ప్రభుత్వంపై వ్యతిరేకత పెరగడానికి దోహద పడినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఓటు గుంప గుత్తిగా కాంగ్రెస్ కు పడినట్లు ఎగ్జిట్ పోల్స్ తెలియజేస్తున్నాయి. ఇది ఏపీలో వైసీపీ నేతలకు గుగులు పుట్టిస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి వైసిపి ప్రభుత్వం సంక్షేమంపైనే దృష్టి పెట్టింది. సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనకు అసలు ప్రాధాన్యమే ఇవ్వలేదు. నవరత్నాలతో పేదల జీవన ప్రమాణాలు పెరగలేదు. నిత్యావసర ధరలు, చార్జీలు, పన్నులు గణనీయంగా పెరిగాయి. అందుకే అక్కడ కాంగ్రెస్ కు ప్రజలు మొగ్గు చూపినట్లు.. ఇక్కడ తెలుగుదేశం, జనసేన కూటమికి ప్రజలు జై కొడతారన్న ఆందోళన వైసీపీ శ్రేణులు కనిపిస్తోంది. రేపు తుది ఫలితాలు వెల్లడైన తర్వాత ఏపీలో రాజకీయ సమీకరణలు మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.



# దుష్టులను శిక్షించాలని దుర్గమ్మను వేడుకున్న - చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి విజయవాడ డిసెంబర్ 02: తెలుగు ప్రజలకు మరోసారి సేవ చేసే, రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చే శక్తిని ప్రసాదించాలని కనకదుర్గమ్మను వేడుకున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. శనివారం ఆయన సతీసమేతంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల వేద ఆశీర్వచనం అనంతరం, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందించారు. బెజవాడ దుర్గమ్మ శక్తి స్వరూపిణి అని, సమాజాన్ని రక్షించి దుష్టుల్ని శిక్షించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరమనే రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు దర్శిస్తున్నట్లు తెలిపారు. విజయవాడకు వచ్చిన చంద్రబాబుకు ఎంపీ కేశినేని నాని, టీడీపీ నేతలు కేశినేని చిన్ని, జనసేన నేత పోతిన మహేష్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, అశోక్ బాబు, దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట్రావు, మాగంటి బాబు, బుద్ధా వెంకన్న, ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు.

మిగతాది 3లో...


# డైలమాలో వైవి సుబ్బారెడ్డి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 02:

వైసీపీ కీలక నేత వైవి సుబ్బారెడ్డి విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నారా? హై కమాండ్ ఆదేశించిందా? ఆయన అయిష్టంగానే ఒప్పుకున్నారా?పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మొన్నటి వరకు టీటీడీ చైర్మన్ గా ఉన్న వై వి సుబ్బారెడ్డి ఇప్పుడు ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి గా ఉన్నారు. టీటీడీ అధ్యక్ష పీఠంతో పాటు ఉత్తరాంధ్ర సమన్వయ బాధ్యతలను చూసుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో టీటీడీ పదవిలోకి కరుణాకర్ రెడ్డిని కూర్చోబెట్టారు. వైవి సుబ్బారెడ్డి ని ఉత్తరాంధ్ర ఇన్చార్జిగానే పరిమితం చేశారు. ఇదే సమయంలో తాను వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానని వై వి ప్రకటించడంతో రకరకాల ఊహాగానాలు ప్రారంభమయ్యాయి.

వైవి సుబ్బారెడ్డి సీఎం జగన్ కు సమీప బంధువు. బాబాయ్ అవుతారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత జగన్ వెంట నడిచారు. 2014 ఎన్నికల్లో వైసీపీ తరఫున ఒంగోలు ఎంపీ గా పోటీ చేసి విజయం సాధించారు.అయితే 2019 ఎన్నికల్లో మాత్రం పోటీ చేయలేదు. ఆయన స్థానంలో టిడిపి నుంచి వైసీపీలో చేరిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి పోటీ చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో వై వి సుబ్బారెడ్డికి టీటీడీ అధ్యక్ష పీఠం దక్కింది. నాలుగు సంవత్సరాలు ఆ పదవిలో ఉన్న వై వి సుబ్బారెడ్డిని ఈసారి విశాఖ ఎంపీగా పోటీ చేయించాలని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైవి సుబ్బారెడ్డి పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

వైవి సుబ్బారెడ్డి చూపు ఒంగోలు ఎంపీ స్థానం పై ఉంది. అక్కడ నుంచి మరోసారి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కీలక నేత విజయసాయిరెడ్డి అడ్డుపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం వైసీపీలో వై వి సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యర్థులుగా మారిపోయారు. ఒకరిపై ఒకరు పై చేయి సాధించాలని చూస్తున్నారు. అయితే హై కమాండ్ మాత్రం వై వి సుబ్బారెడ్డికి పెద్దపీట వేస్తోంది. ఇది బాలినేనికి మింగుడు పడడం లేదు. మరోవైపు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్చార్జిగా విజయసాయిరెడ్డి ఉన్నారు. ఆయన సైతం వై వి సుబ్బారెడ్డి వైఖరిని వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. కానీ ఎట్టి పరిస్థితుల్లో తాను ఒంగోలు నుంచి పోటీ చేస్తానని వై వి సుబ్బారెడ్డి తన అనుచరుల వద్ద చెబుతున్నట్లు తెలుస్తోంది.



మరోవైపు సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మరోసారి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. తాను కాకుంటే కుమారుడు రాఘవరెడ్డిని నిలబెట్టాలని చూస్తున్నారు. బాలినేని తో పాటు విజయసాయిరెడ్డి సైతం మాగుంట వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే మాగుంట కుటుంబం పై కేసులు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆయన కుమారుడు అరెస్ట్ అయ్యారు కూడా. ఈ తరుణంలో మాగుంట కుటుంబానికి జగన్ టికెట్ ఇస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఒంగోలులో వైవి సుబ్బారెడ్డి ఎంట్రీ అయితే పార్టీకి బాలినేని తో పాటు మా గుంట దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే జగన్ వైవి సుబ్బారెడ్డిని విశాఖ నుంచి పోటీ చేయాలని సూచిస్తున్నారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో ప్రకాశం జిల్లా రాజకీయాల నుంచి వెళ్లే ఉద్దేశం తనకు లేదని వైవి సుబ్బారెడ్డి సంకేతాలు ఇస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి

# నలంద కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ డిసెంబర్ 02 :
విజయవాడ తాడేపల్లిలో ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ,జాయింట్ సెక్రటరీని కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఫిర్యాదు చేశారు.
విద్యార్థులకు కళాశాల యాజమాన్యం శిరోమండనం చేయడం దారుణం.
నలంద కాలేజీ విద్యార్థులకు శిరోమండనం చేసి, కర్రతో కొట్టి చెయ్యి విరగొట్టిన యాజమాన్యంపై చర్యలు తీసుకొని కళాశాలను సీజ్ చేయాలని
ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేశారు.
శనివారం విజయవాడ తాడేపల్లిలో ఇంటర్మీడియట్ విద్య సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీలను కార్యాలయంలో కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ తో రాజు నాయక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక నలంద కళాశాలలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని. ఇరు వర్గాలకు సర్దిచెప్పేందుకు వెళ్లిన ఓ విద్యార్థి పై కళాశాల యజమాన్యం కర్రతో కొట్టి దాడి చేయడమే కాకుండా చెయ్యి విరగొట్టి గాయపరిచాడని. ఘర్షణ పడిన మిగతా విద్యార్థులకు దండించడం కోసం వెంట్రుకలు ట్రిమ్ చేసి శిరోమండనం చేయడం దారుణమని అన్నారు.
ఇదే కాకుండా ఆ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థుల పట్ల యాజమాన్యమే కాకుండా బోధన సిబ్బంది వారి



వ్యవహార శైలి బాగోలేదని గతంలో కథనాలు వచ్చాయన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ కళాశాల గుర్తింపును రద్దు చేసి సీజ్ చేయాలని సెక్రటరీని కోరారు.

# తుతూ మంత్రంగా విచారణ చేసిన ఆర్ ఐ ఓ, డివి ఈవో లను సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02:
నలంద జూనియర్ కళాశాలలో జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించాలి-త్రిమెన్ కమిటీ వేసి సమగ్ర విచారణ చేపట్టి నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి.
ఆర్ ఐ ఓ డి వి ఈ వో విచారణ చేసిన విచారణ అంశాలు బహిర్గతం చేయాలి.



అధికారులు స్పందించి నలంద జూనియర్ కళాశాల డైరెక్టర్ మహేశ్వరెడ్డి పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి, కళాశాలను సీజ్ చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలనే ఆ కళాశాలకు తాళం వేసి విద్యార్థులను ఇతర కళాశాలలకు బదిలీ చేయాలనీ డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజా సంఘాల నేతలు నంద్యాల పట్టణంలోని అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అనంతరం అర్ధనగ్న ప్రదర్శనతో మోకాళ్లపై నిరసన తెలియజేయడం జరిగింది.
అధికారులు స్పందించి నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయకపోతే,నలంద కళాశాల డైరెక్టర్ మహేశ్వరెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర అధికారుల కార్యాలయ దగ్గర ఆందోళనలకు సిద్ధం అవుతామని అధికారులను హెచ్చరించారు.

# నెల్లూరులో జరిగే పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02: నెల్లూరు నగరంలో డిసెంబర్ 15,16,17 తేదీలలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని , పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ శనివారంనాడు స్థానిక నంద్యాల నగరంలో పి డి ఎస్ యు రాష్ట్ర మహా సభలు పోస్టర్లు అవిస్కరణ సందర్భం గా పిలుపునిచ్చారు. ఈసందర్భం గా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ డిసెంబర్ 15 తేదీ న మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్ధి ప్రదర్శన, 2.30 ని:లకు భహిరంగ సభ ఉంటుంది. ధీనిలో ముఖ్య వక్తగా ఆంధ్రప్రదేశ్ మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం రెండు రోజుల పాటు జరిగే ప్రతినిధుల సభలో ప్రొఫెసర్ హరగోపాల్,ప్రముఖ కవి,రచయిత సతీష్ చంద్ర తో పాటు పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తో పాటు వివిధ రాష్ట్రాలు విప్లవ విద్యార్థి సంఘాలు సందేశాలు వుంటాయని అన్నారు .జరుగుతున్న పిడిఎస్యు రాష్ట్ర మహాసభలను విద్యార్థులు ,మేధావి వర్గాలు , ఉపాధ్యాయులు,లెక్చరర్లు, న్యాయవాదులు,వైద్యులు, అన్నీ వర్గాల ప్రజలు జయప్రదం చెయ్యాలని కోరుతున్నామని తెలియజేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావాజలంతో నింపడానికే నూతన జాతీయ విద్యావిధానం -2020 తెచ్చిందని అన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం, మొఘలుల చరిత్ర, భగత్ సింగ్ చరిత్ర, పీరియాడిక్ టేబుల్ వంటి చారిత్రక పాఠ్యంశాలను తొలగించి, రామాయణం, మహాభారతం వంటి పుక్కిట పురాణాలను విద్యార్థుల మెదళ్ళలోకి చొప్పించడానికి చూస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 1100 కు పైగా ఉన్న యూనివర్సిటీలను సంక్షోభంలోకి నెడుతున్నారని, యూనివర్సిటీలను అగ్రకుల ఆగ్రహరాలుగా మార్చారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోతుందని అన్నారు. మరోప్రక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, దేశాన్ని ఆదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు కట్ట బెడుతున్నారని అన్నారు. మోదీ అడుగుజాడల్లో రాష్ట్రంలో జగన్ సర్కార్ నడుస్తున్నదని అన్నారు.



కేజీ టు పీజీ వరకూ విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. ప్రపంచబ్యాంకు షరతులకు లొంగి పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీఈడీసీ మైనార్టీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ను దూరం చేసే 77 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ విద్యా సాధన కోసం, సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలని రఫీ పిలుపునిచ్చారు. భారత జాతీయోద్యమంలో విద్యార్థి, యువజనులు క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలని అన్నారు. దోపిడీ పీడన లేని సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

# సంఘమిత్ర దత్తత గూడేలలో దుస్తులు పంపిణి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 02:
సంఘమిత్ర - నిరంతర సేవా సంస్థ ఆధ్వర్యంలో..... రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నలమల అడవుల్లో ఉన్న చెంచులను చలి నుండి దోమల నుండి కాపాడుటకు దుస్తులు పంపిణి చేయటం జరిగింది. సంవత్సరంలో మూడు నాలుగు సార్లు ఇలా



దుస్తులు పంపిణి చేయటం సంఘమిత్ర సేవా కార్యక్రమాలలో ఒకటి. ఇందులో బాగంగా నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం లోని జానాల గూడెం, బలపాల తిప్ప, పాత మాడుగుల, ఎర్ర మఠం తదితర చెంచుగుడాలలో దుప్పట్లు, చీరలు మరియు దుస్తులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షులు శ్రీ కే నాగ సుబ్బారెడ్డి, కార్యదర్శి శ్రీ చిలుకూరి శ్రీనివాస్, కమిటీ సభ్యులుశ్రీ వి రమణయ్య గౌడ్,, గోకవరం ఆవాస ప్రముఖ్ రామకృష్ణ,జానాల బిచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02:
గ్రాట్యూటీ అమలు చెయ్యాలని, ఇతర సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతూ డిశంబర్ 8 నుండి నిరవధికంగా జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి కి సిఐటియు వినతిరాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 8వ తేదీ నుండి జరిగే నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రమణమ్మ, అంగన్ వాడీ కార్యకర్తలు యశోద,రేవతి,జ్యోతి, లు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ని కోరారు.
అనంతరం వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదు. నిరంతరం నిత్యావసర



సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదు. అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉంది. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తెలంగాణా కంటే రూ.1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదు. 2022 లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చింది, మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యటంలేదు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలు కుటుంబ ఆధరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదు. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటంలేదు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారు. ఫోన్లు పనిచెయ్యటంలేదు. ఏ ట్రైనింగ్ ఇవ్వటంలేదు. ఏజెన్సీ, మారు మూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటంలేదు. దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురిచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక ఆందోళనలు చేసిన ఫలితంగా అధికారులతో చర్చలు జరిగిన సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో క్రింది డిమాండ్స్ పరిష్కారం కోసం డిశంబర్ 8 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్ వాడీ యూనియన్ నిర్ణయించాయి. ఈ క్రింది. సమస్యలు పరిష్కారం కోసం జరిగే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.


# మహానంది దేవస్థానం వరి ధాన్యం సేకరణకు శ్రీకారం.




ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 02:
మహానంది దేవస్థానం ఎట్టకేలకు వరి ధాన్యం సేకరణకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. పల్లె వెలుగు దినపత్రికలో వార్త కథనం రావడంతో దేవస్థానం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. మండలంలోని నంది పల్లె, బొల్లవరం తదితర గ్రామాల్లో మహానంది క్షేత్రంలో అమలవుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బందిని శుక్రవారం పురమాయించారు. గత ఏడాది మండలంలోని వివిధ గ్రామాలతో పాటు బండి ఆత్మకూరు నంద్యాల మండలంలోని కొన్ని గ్రామాల్లో వరి ధాన్యం సేకరించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అభివృద్ధి చేయడానికి ప్రచారం నిర్వహించి ధాన్యం సేకరించారు. కానీ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న సందర్భంలో ఎలాంటి చర్యలు ధాన్యం సేకరణ తీసుకోలేదని పాలక మండలి కూడా సహకరించలేదని ప్రజా ప్రతినిధుల సహకారం లేదని వార్త కథనం ప్రసారం కావడంతో స్పందించిన అధికారులు గ్రామాల్లో ధాన్యం సేకరణకు శ్రీకారం చుట్టారు. ఎంతవరకు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పాలకమండలిలోని కీలక సభ్యులు మండల స్థాయిగా తమకు పట్టు ఉందని బయటికి పేర్కొంటున్న ప్రజా ప్రతినిధులు ఎంతవరకు స్పందిస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది. ఏడాది దేవస్థానం వారు ధాన్యం సేకరిస్తున్న సందర్భంగా కనీసం ఒక్క గింజ కూడా సేకరించలేని ప్రజాప్రతినిధులు మండలి సభ్యులు ఇప్పుడైనా సహకరిస్తారా లేదా అనేది చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. పదవులు అలంకారప్రాయంగా వాడుకొని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది.

# తుఫాన్ కారణంగా విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి -మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 02:
తుఫాన్ కారణంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో తుఫాను ప్రభావంతో ఏడతెరిపిలేని వర్షాలు కురుస్తాయని, ఆ వర్షాలు కురిసినప్పుడు మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు. ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి, ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.



# సీఎం జగన్ కు మద్దతుగా ర్యాలీ చేపట్టిన రాజమండ్రి విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి డిసెంబర్ 02:
నాలుగున్నరేళ్ల సీఎం జగనన్న ప్రభుత్వంలో చేసిన మంచి పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 10 వేల మందికి పైగా విద్యార్థులతో శనివారం రాజమండ్రిలో భారీ ర్యాలీ నిర్వహించారు.
నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రామాలయం వరకు ముప్పై నిమిషాలపాటు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగింది. ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానిగంటి చైతన్యరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. “విద్యాసంస్థలను తీర్చిదిద్దిన సీఎం జగన్ రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా మార్చివేశారని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ధీటుగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయకత్వంలో నిర్లక్ష్యానికి గురైన విద్యారంగం సీఎం జగన్ పాలనలో ప్రాధాన్యత సంతరించుకుందని, మన బడి నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, విద్య కానుక, విద్యా దీవెన వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో సీఎం జగన్ రాష్ట్రంలో విద్యారంగాన్ని విప్లవాత్మకంగా మార్చారని స్పష్టం చేశారు. ఇంగ్లీషు మీడియం విద్య, అమ్మ ఒడి వంటి సంస్కరణలను ప్రవేశపెట్టడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లల సంఖ్య పెరిగిందని అన్నారు. స్వాతంత్ర భారతంలోని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాష్ట్రానికి 17 కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. తద్వారా పేదింటి విద్యార్థులు కూడా వైద్యరంగంలో రాణించవచ్చని, దానికోసం రూ. 8,000 కోట్ల నిధులు కేటాయించి మెడికాల్ కాలేజీలు, ఆసుపత్రులు మన రాష్ట్రానికి తీసుకువచ్చారని చెప్పారు.



# మెప్మా ఆర్పీలకు నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి.

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 02:
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా లో పనిచేస్తున్న ఆర్పీలకు నాలుగు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల కార్యదర్శి ఏవి.భాస్కర్ రెడ్డి,మెప్మా ఆర్పీల యూనియన్ ప్రధాన కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు.శనివారం స్థానిక
టి.ఆర్ నగర్ లో యూనియన్ అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను పొదుపు వైపు మళ్ళించడం ద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే గాక అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ వైపు వారిని మళ్లించి ప్రభుత్వం నుండి అందే రుణాలను,సంక్షేమ పథకాలను వారికి అందించడం ద్వారా వారికి పరిశ్రమల ఏర్పాటుకు,వ్యాపారాల నిర్వహణకు తోడ్పాటును అందిస్తూ వారు స్వయం శక్తితో ఎదిగేందుకు,పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ ప్రభుత్వ లక్ష్యం మేరకు పని చేస్తున్నారన్నారు.అయితే వారు మాత్రం చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను అతి కష్టం మీద నెట్టుకొస్తున్నారన్నారు.ఆ వచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.ఇప్పటికే నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని,పని భారం తగ్గించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని, ముఖ్యంగా ఒక ఆర్పికి సంబంధించిన సంఘాలలో సంబంధంలేని ఇతర ఆర్పీలు జోక్యం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ వాటి వల్ల జరిగే గొడవలకు మెప్మా అధికారులే కారణం అవుతున్నారని ఈ పద్ధతులు మార్చుకొని నిబంధనల ప్రకారం అధికారులు పని చేయాలని




హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి జైనాబి,ఉపాధ్యక్షులు సరస్వతి,మహబూబ్ బి,సహాయ కార్యదర్శి కళ్యాణి,ఆర్పీలు చిన్న మహబూబ్బి,ఈరమ్మ, రాధ,సుధా,శశికళ,సౌందర్య, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పలనపై ప్రజలు హర్షం వ్యక్తం.

## -ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02:
అర్హత కలిగిన గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వెల్లువలా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు క్రాంతి నగర్ నందు 185వ రోజు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు వార్డ్ వైసిపి నాయకులు మహిళలు హారతులతో స్వాగతం పలికారు అనంతరం. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఈ నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని వివరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారునికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసి ఆర్థికభరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కొనియాడారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి అడుగులు



వేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి జన్మభూమి కమిటీలు నేడు లేవని దళారులు, అవినీతి లేని పాలనను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, సేద్యం రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైసీపీ నాయకులు రామ సుబ్బారెడ్డి, మనీ మోహన్ రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి ,నల్లగట్ల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మీప్రసన్న, సుభాన్, మున్నా, , శేసి రెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, రహంతుల్లా ,అంజి, గన్ని కరీం, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు

# బడి ఈడు పిల్లల నమోదుపై జిల్లా అధికారులు ముందస్తు సర్వే.

**-గైరు హాజరైన బడి పిల్లల పునః ప్రవేశానికి ప్రత్యేక చర్యలు. -ప్రతి మండలానికి జిల్లా అధికారి హెూదాలో స్పెషల్ అధికారి.**
**-5-18 సంవత్సరాల పిల్లలందరూ ఏదో ఒక విద్యాసంస్థలో ఉండాలి. -జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:
గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో 100 శాతం పూర్తయి విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు గైరు హాజరు కాకుండా ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో నమోదుపై జిల్లా అధికారులు, సంబంధిత విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే 100 శాతం పూర్తయిన సందర్భంగా బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడి బయట ఉండకుండా పాఠశాలల్లో లేదా ఓపెన్ స్కూల్లో లేదా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏదో ఒక విద్యాసంస్థలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిఈఆర్ సర్వేపై త్వరలో కేంద్ర బృందం వెరిఫికేషన్ వున్న నేపథ్యంలో ముందస్తు సర్వేపై జిల్లా అధికారులను మండల స్పెషల్ అధికారులుగా నియమించామన్నారు.
ప్రతి మండల స్పెషల్ అధికారి తమ పరిధిలోని బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు 30 గృహాలను ర్యాండమ్ తనిఖీ చేసి సూచించిన ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అలాగే గుర్తించిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు తదితర వలరనబుల్ ప్రాంతాల్లో అధిక మంది విద్యార్థులు డ్రాపవుట్స్ ఉన్నట్టు తెలుస్తోందని... ఈ మేరకు సంబంధిత మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలను భాగస్వామ్యం చేసి బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈఓలు, పాఠశాల హెడ్మాస్టర్లతో ఏర్పాటైన మండల బృందాలు వాలంటీర్లను అనుసంధానం చేసుకొని బడిఈడు పిల్లలపై జల్లెడ



పట్టి తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అన్ని గ్రామాల్లో పిల్లలను బడులకు పంపించే విషయంపై దండోరా, టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ సుధాకర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, భూగర్భజల శాఖ డిడి రఘురాం, డ్వామా పిడి రామచంద్రారెడ్డి తదితర జిల్లా అధికారులు మండలాల నుండి సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొన్నారు

# ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట బందోబస్తు -జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలు

జగిత్యాల జిల్లా
ఓట్ల లెక్కింపు సందర్భంగా 6 గంటల శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం,సభలు,సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించ కూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు కౌంటింగ్ అధికారులు సిబ్బంది విధులలో ఉంటారని స్ట్రాంగ్ గదుల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన %ఎ=ఖ% కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు, లెక్కింపునకు నా హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు మరియు తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు




# రేపు మూలమటంలో కార్తీక వనభోజనాలు.


ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 02 :
నంద్యాల పట్ట శివారులోని మూలమటం శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త,కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ పేర్కొన్నారు.స్థానిక బాలాజీ కంప్లే లోని బాలాజీ కళ్యాణ మండపం లోపాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం ను పురస్కరించుకొని 3 వ తేదీ ఆదివారం మూలమటం శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనాలకు బాలాజీ కాంప్లెక్స్ లోని ఆర్య వైశ్య లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి జయంతి వెంకటేశ్వర్లు,పువ్వాడి భాస్కర్ పాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దుష్టులను శిక్షించాలని దుర్గమ్మను వేడుకున్న- చంద్రబాబు.

ద ఉండవల్లిలోని నివాస
దేవాలయాల సందర్శన అనంతరం చంద్రబాబు పూర్తి స్థాయి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా ఈ నెల 10 నుంచి ఆయన జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 4 ప్రాంతాల్లో ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్, ఏపీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. ఈ నెల 10న శ్రీకాకుళం, 11న కాకినాడ, 14న నరసరావుపేట, 15న కడప జిల్లాల్లో జరిగే సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ సమావేశాలకు పార్టీలకు అతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలను ఆహ్వానించనున్నారు. ఒక్కో సమావేశానికి సుమారు 5 నుంచి 6 వేల మంది వరకూ హాజరవుతారని అంచనా వేస్తున్నారు.


# ఎన్నికల వేళ పార్టీలో.. చంద్రబాబు కీలక మార్పులు..!



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 02:
టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల కసరత్తు ప్రారంభించారు. జనసేనతో పొత్తు ఖాయమైన వేళ నియోజకవర్గాల్లో పరిస్థితులపైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. బీజేపీ తో పొత్తుకు ప్రయత్నిస్తున్న వేళ నిర్ణయం జరిగిన తరువాత సీట్ల పంపకాలు..అభ్యర్దుల ఖరారు పైన నిర్ణయం తీసుకోనున్నారు. ఉమ్మడి మేనిఫెస్టో పైనా కసరత్తు జరుగుతోంది. జనసేనకు సీట్ల కేటాయింపు పైన ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. ఈ సమయంలో నియోజకవర్గ ఇంఛార్జ్ ల మార్పు నిర్ణయాలు తీసుకుంటున్నారు.చంద్రబాబు నిర్ణయాలు టీడీపీ అధినేత చంద్రబాబు సైలెంట్‌గా తన పనిని తాను చేసుకుంటూ పోతున్నారు. సర్వేలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్న ఆయన మరోవైపు నేతల పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఎక్కడైతే మార్పులు అవసరమో అక్కడ వాటిని తక్షణమే చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.
ప్రధానంగా ప్రజల్లో పార్టీపై ప్రతికూల ప్రభావం వ్యక్తం కాకుండా అన్ని అంశాలను సామాజిక సమీకరణాలను పరిశీలిస్తున్న చంద్రబాబు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జిల ఖాళీల భర్తీతో పాటు నియామకాలు ప్రారంభించారు. జనసేనతో పొత్తు వేళ ఆ పార్టీకి ఇచ్చే సీట్ల పైన ఇప్పటికే చంద్రబాబు ఒక అంచనాకు వచ్చారు. దీనికి అనుగుణంగానే ఇంఛార్జ్ ల మార్పు చేస్తున్నట్లు సమాచారం.
జనసేనతో పొత్తు వేళ వివాదాలు.. కేడర్‌లో వ్యతిరేకత ఉన్న ఇంఛార్జ్‌లను తొలగిస్తూ కొత్తవారిని నియమిస్తున్నారు. చంద్రబాబు చేపట్టిన ఈ చర్యలతో పార్టీ సీనియర్ నేతల కొందరికి షాక్ తప్పటం లేదు. జనసేనతో పొత్తు ఖరారైన నేపథ్యంలో అసెంబ్లి సెగ్మెంట్ల వారీగా ఆ పార్టీకి కేటాయించాల్సిన సీట్లను ప్రాతిపదికగా తీసుకుంటున్న టీడీపీ అధిష్టానం మార్పులకు దిగింది.
ఇటీవలే కడప జిల్లా బద్వేల్ ఇన్‌చార్జిల బొజ్జా రోషన్న, సత్తెనపల్లికి కన్నా లక్ష్మీనారాయణ, గంగాధర నెల్లూరుకు వీఎం థామస్, రాజానగరంలో బొడ్డు వెంకటరమణ, గన్నవరానికి యార్లగడ్డ వెంకట్రావును ఇన్‌చార్జిలగా నియమించారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో పార్టీకి కంచుకోటగా ఉన్న నంద్యాలలో కూడా మార్పు చేశారు. భూమా కుటుంబానికి చంద్రబాబు షాక్ ఇచ్చారు. ఇప్పటివరకు ఇంఛార్జ్‌గా ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డిని పక్కకు పెట్టి ఆయన స్థానంలో మాజీమంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను నియమించారు. ఈ నియామకం సీనియర్లను షాక్‌కు గురిచేసింది.
కసరత్తు వేగవంతం ఇంకోవైపు మాజీమంత్రి భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డకు ప్రాతినిధ్యం వహిస్తున్నా.. ఈసారి ఆమెకు పోటీచేసే అవకాశం దాదాపుగా లేనట్లుగానే కనిపిస్తోంది. ఈ స్థానాన్ని జనసేన ఆశిస్తోంది. గతంలో వైసీపీ, టీడీపీలో పనిచేసిన ఇరిగెల రామ్‌పుల్లారెడ్డి ఇటీవల జనసేన తీర్థం పుచ్చుకున్నారు. కీలక నేతగా ఉన్న ఆయన ఇప్పుడు ఆళ్లగడ్డ టికెట్‌ను జనసేన నుంచి ఆశిస్తూ ఉండటంతో అఖిలప్రియకు సీటు ఖరారు సందేహంగా మారింది.
తాజాగా చంద్రబాబు అఖిలప్రియ, బ్రహ్మానందరెడ్డిని హైదరాబాద్‌కు పిలిచి వారితో మాట్లాడారు. బ్రహ్మానందరెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీని టీడీపీ అధినేత ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే మరికొన్ని నియోజకవర్గాల్లో ఖాళీగా ఉన్న ఇంఛార్జ్‌ల పోస్టులను అధిష్టానం భర్తీ చేయనుంది. ఇంకోవైపు సర్వే నివేదికలు, ఇతర సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని మరికొన్ని నియోజకవర్గాల ఇంఛార్జ్‌లను చంద్రబాబు మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది

# మిర్రర్ అడ్డు పెట్టి ఈ సెటైర్లు ఏంటి నియా

తాజాగా మరోసారి సొగసరి ఇన్ స్టాలో చెలరేగింది 'బిగ్ బాస్' ఫేం నియాశర్మ నెట్టింట సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటో షూట్లతో సెగలు పుట్టిస్తుంది. వృత్తి ధర్మాని అన్యాయం చేయకూడదంటూ వారంతంలో తప్పకుండా తన నుంచి కొన్ని సెన్షేషన్స్ ఉండేలా చూసుకుంటుంది. ఆ రకంగా అమ్మడు నిరంతరం యువత నోళ్లలో నానుతుంది. సినిమా ఛాన్సులు లేకపోయినా అంత ఫాలోయింగ్ ఎలా సాధ్యమైంది? అంటే కేవలం తనలో వ్యక్తిగత పెర్ఫార్మెన్స్ అన్నది కారణం. తాజాగా మరోసారి సొగసరి ఇన్ స్టాలో చెలరేగింది. బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. తనదైన మార్క్ గ్లామర్ ఎలివేషన్ ఇస్తూ నాకెవ్వరు సాటి అనిపించింది. అమ్మడు ముస్తాబైన విధానం.. అప్పీరియన్స్ సంథింగ్ స్పెషల్ గా ఆకట్టుకుంటున్నాయి. ఎదురుగా అద్దం చూసుకుంటోన్న ఫోజులో? కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఈఫోటోపై నియా ఓ కామెంట్ పోస్ట్ చేసి అలెర్ట్ చేసింది. 'నేను వారి ఫిర్యాదుల కంటే అద్దం లో చూసుకోవడంపైనే దృష్టి పెట్టానుఅని అర్ధం వచ్చేలా రాసుకొచ్చింది. అంటే పరోక్షంగా తనపై వచ్చిన ఫిర్యాదులపై ఇలా ఘాటు రిప్లై ఇవ్వడం అన్న మాట. నియా అందాల్ని పొగిడేస్తూ కింద కామెంట్ బాక్సులో రకరకాల కామెంట్లు దర్శనమిస్తున్నాయి. కానీ నియా వాటిని చదవడం కన్నా..తన ముందున్న అద్దంలో అందాన్ని చూసుకోవడంలో బిజీ అయ్యాను అంటోంది. నియా కెరీర్ సంగతి చూస్తే! ఈ ఫాలోయింగ్ అంతా ఇన్ స్టాకే పరిమితం. నటిగా మాత్రం అమ్మడు ఇప్పటికీ బిజీ కాలేదు. హిందీలో రకరకాల షోలు చేయడం మినహా వెండి తెరపై అబ్బురు పరించింది లేదు. ఇక్కడ నియాకి ఇక్కడ టైమ్ కూడా సహకరిచడం లేదు. శక్తి వంచన లేకుండా సీరియస్ గా ప్రయత్నాలు చేస్తున్నా? పనవ్వడం లేదు. ట్యాలెంట్ ని ప్రూవ్ చేసుకునే సరైన అవకాశం రావడం లేదు





బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 లో కనిపించిన అనంతరం వితిక సోషల్ మీడియాలో చాలా మంది అభిమానులను సంపాదించుకుంది వితిక షేరు పరిచయం అవసరం లేదు. తెలుగులో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన తెలుగమ్మాయి.. యువహీరో వరుణ్ సందేశ్ తో ప్రేమాయణం పెళ్లి వగైరా విషయాలు తెలిసినవే. వితిక షేరు బిగ్ బాస్ తెలుగు సీజన్ 3లో కనిపించిన తర్వాత చెప్పుకోదగ్గ ఫాలోయింగ్ ని సంపాదించింది. అప్పటి నుంచి మాజీ బిగ్ బాస్ ఫేం వితిక షేరు సందేశాత్మక వీడియోలను తన సోషల్ మీడియా ఖాతాలలో పోస్ట్ చేస్తోంది. వీటికి అభిమానుల నుంచి అద్భుత స్పందనలు వస్తున్నాయి. %కాశ్రీంశీ =ముం% - హాయ్ నాన్న.. ఓ టెన్షన్ తీరినట్లే బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 లో కనిపించిన అనంతరం వితిక సోషల్ మీడియాలో చాలా మంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా రాహుల్ సిప్లిగంజ్, పునర్నవి భూపాలంతో వితిక స్నేహం బిగ్ బాస్ హౌస్‌లో చర్చనీయాంశమైంది.. లాక్‌డౌన్‌లో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వితిక తన స్వంత ఛానెల్‌ని ప్రారంభించింది. తన దినచర్యలు, ఇన్ఫర్మేటివ్ వీడియోలను సోషల్ మీడియా ఖాతాల లో షేర్ చేస్తోంది. వితిక భర్త హీరో వరుణ్ సందేశ్ ఈ వీడియోలలో అక్కడక్కడ కనిపిస్తున్నారు. తాజాగా వితిక షేర్ మరో ఆసక్తికర ఫోటోషూట్ ని ఇన్ స్టాలో షేర్ చేసింది. "మీరు అసౌకర్యంగా ఉండటం, మీ పరివర్తనకు సంకేతం" అంటూ లవ్ ఈమోజీని షేర్ చేసింది. తాజా ఫోటోషూట్ లో వితిక నెట్టెడ్ (మెస్సీ) దుస్తుల్లో ఎంతో క్రేజీగా కనిపించింది. ఆసక్తికరంగా తన టోన్డ్ యాబ్స్ ని కూడా వితిక ప్రదర్శించింది. కార్గో జీన్స్, బ్లాక్ ఇన్నర్ .. కాంబినేషన్ గా మెస్సీ గౌన్ ని వితిక ధరించింది. వితిక స్ట్రైకింగ్ ఫోజ్ క్షణాల్లో అంతర్జాలంలో వైరల్

## వరుణ్ సందేశ్ వైఫ్ 6-ప్యాక్ రెబల్ యాటిట్యూడ్


అయిపోయింది. దీనికి అభిమానులు కొందరు స్పందిస్తూ ఉఫ్ అని వ్యాఖ్యానించారు. "ఎందుకు అక్కా ఎప్పుడూ నాకు నచ్చలేదు .. నేను మారానా? మీరు మారారా....? అని ప్రశ్నించాడు. వితిక మీలో ఫైర్ యాంగిల్ కూడా ఉంది..అని ఒక అభిమాని ఫైర్ ఈమోజీని షేర్ చేసారు. "సలార్ లో ప్రభాస్ తో మీరు యాక్ట్ చేయాల్సిందే. ఆప్ట్ గా ఉంటారు! అంటూ ఒక అభిమాని ప్రేమను కురిపించాడు. ఒక అభిమాని వరుణ్ తేజ్ వైఫ్ 6-ప్యాక్ చూసారా? అంటూ చిలిపిగా వ్యాఖ్యానించారు. సోలార్ సైకిల్ ట్రాక్‌పై స్పెషల్ వీడియో: ఇటీవలే హైదరాబాద్ శివార్లలో సైకిల్ కాంటెస్ట్ గురించి తన యూట్యూబ్ చానెల్ లో వివరించిన వితిక %ఎ+జూ% - హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ భారతదేశపు మొట్టమొదటి పొడవైన సైక్లింగ్ ట్రాక్‌ను హైదరాబాద్‌లో అభివృద్ధి చేసిందని తెలిపింది. వితిక షేరు ఇటీవల ఈ సైక్లింగ్ ట్రాక్‌ని సందర్శించి ట్రాక్.. దాని వెనుక ఉన్న వివరాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా వ్యూవర్స్ కోసం అందించారు. 23 కిమీ ట్రాక్ ఇదని తెలిపారు. సైక్లింగ్ ట్రాక్‌పై సైకిల్ నడుపుతూ వితిక కనిపించింది. కొన్ని నెలల క్రితమే ప్రారంభమైన ట్రాక్ సోలార్ ప్యానెళ్లతో కప్పబడి ఉందని, ఉత్పత్తి అయిన విద్యుత్ ఔటర్ రింగ్ రోడ్డులోని లైట్లకు, ట్రాక్ చుట్టూ ఉన్న మొక్కలకు నీరు పెట్టడానికి డ్రిప్ సదుపాయానికి సరఫరా చేస్తారని వితిక వివరించింది. ఈ ట్రాక్ లో భద్రతా చర్యలు, సైకిల్ అద్దె తదితరాలు, హైదరాబాద్‌లోని సైక్లింగ్ ట్రాక్‌కు సంబంధించిన విలువైన సమాచారాన్ని షేర్ చేయడంతో నెటిజన్లు ఈ వీడియోపై సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఇన్ఫర్మేటివ్ వీడియోలను షేర్ చేయాలని కూడా కొందరు అడిగారు



# ఎక్స్ ప్రెస్ లేకపోతే నేను లేను!

ఆ సినిమా విజయంతోనే తెలుగులో బిజీ అయింది. స్టార్ హీరోలతో అవకాశం అందుకో గలిగింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా ముందుకెళ్తుంది. రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ లో ఇప్పుడెంత? బిజీగా ఉందో తెలిసిందే. తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన అమ్మడు అటుపై హిందీ పరిశ్రమలో సక్సెస్ దిశగా అడుగులేస్తుంది. సరైన హిట్ పడకుండానే అమ్మడు వచ్చిన అవకాశాలతో బిజీ అవుతుంది. స్టార్ హీరో సరసన ఓ విజయం అందు కుంటే? రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. అమ్మడి కెరీర్ ఇలా ఇన్ని రకాలుగా బిల్డ్ చేయడానికి కారణం మాత్రం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ ఆ సినిమా విజయంతోనే తెలుగులో బిజీ అయింది. స్టార్ హీరోలతో అవకాశం అందుకో గలిగింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా ముందుకెళ్తుంది. తాజాగా వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ రిలీజ్ అయి పదేళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా ఈసినిమా విజయాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్ స్టాలో ఓ పోస్ట్ చేసింది. నా ప్రయాణంలో ఈ సినిమా చాలా ప్రత్యేకమైనది. ఈ సినిమా నాకు జీవితాన్ని ఇచ్చింది. ఇలాంటి ప్రత్యేకమైన చిత్రంలో నాకు అవకాశం ఇచ్చినందుకు చిత్ర బృందానికి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. తెలుగు ప్రేక్షకులు ఎంతో ప్రేమాభిమానలు చూపించిన కారణంగా ఈ స్థాయిలో ఉన్నాను%- అంది. వాస్తవానికి రకుల్ వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ కంటే ముందు కెరటం అనే ఓ సినిమాలో నటించింది. కానీ ఇది తమిళ్ ..తెలుగులో తెరకెక్కించారు. ఆ రకంగా తొలిసారి తెలుగు తెరపై ఎక్స్ ప్రెస్ కంటే ముందుగానే కనిపించింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఆ తర్వాత రెండేళ్ల గ్యాప్ అనంతరం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ లో ఛాన్స్ వచ్చింది. నటిగా తొలిసారి తెరకు పరిచయమైంది మాత్రం కన్నడ చిత్రం గిల్ . శాండిల్ లో ఉడ్ లో ఇప్పటి వరకూ రకుల్ నటించిన అదే తొలి చిత్రం..చివరి చిత్రం కూడా. కోలీవుడ్..టాలీవుడ్లో ఛాన్సులు రావడంతో మళ్లీ అటువైపు చూడలేదు

## సిల్క్ స్మితగా 'మా బావ మనోభావాలు' బ్యూటీ!




సిల్క్ స్మిత చనిపోయి చాలాకాలమైంది. అయినా ఆమెను చాలామంది ఇంతవరకూ మరిచిపోలేదు. అందుకు కారణం ఆమె చేసిన సినిమాలు .. పాత్రలు .. రెండు దశాబ్దాల పాటు ఆమె చూపించిన ప్రభావం అని చెప్పాలి. ఆమె బయోపిక్ గా గతంలో విద్యాబాలన్ నటించిన 'డర్టీ పిక్చర్' అనే సినిమా వచ్చింది .. అది వసూళ్ల వర్షాన్ని కురిపించింది. ఇప్పుడు సిల్క్ స్మిత బయోపిక్ ను మరోసారి తెరపై ఆవిష్కరించడానికి రంగం సిద్ధమవుతోంది. 'సిల్క్ స్మిత ది అన్ టోల్డ్ స్టోరీ' అనేది ఈ సినిమా టైటిల్. ఈ సారి ఆమె పాత్రలో చంద్రికా రవి కనిపించనుంది. ఈ రోజున సిల్క్ స్మిత జయంతి కావడంతో, ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ ను రిలీజ్ చేశారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగు దశలో ఉంది. వచ్చే ఏడాది ఐదు భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. చంద్రికా రవి మోడలింగ్ నుంచి సినిమాల దిశగా వచ్చింది. ఇంతకుముందు తెలుగులో ఆమె ఒక సినిమా చేసినప్పటికీ, 'వీరసింహా రెడ్డి' సినిమాలో 'మా బావ మనోభావాలు' స్పెషల్ సాంగ్ తో క్రేజ్ తెచ్చుకుంది.